## శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వేమిరెడ్డి దంపతులు



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణా నగర్‌లోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ,ఆలయ కమీటి చైర్మన్ కేశవరావు, అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వారిని వేదమంత్రలాతో ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమీటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ పోలేరమ్మ,శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల చద్దులలో ఇంటూరి రాజేష్



**కందుకూరు,మార్చి10,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని గ్రామదేవతల ధర్మకర్త దివి లింగయ్యానాయుడు ఆహ్వానం మేరకు శ్రీ పోలేరమ్మతల్లి,శ్రీ మహాలక్ష్మమ్మతల్లి అమ్మవా ర్లను తెలు గుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపా ధ్యక్షులు ఇంటూరి రాజేష్ దర్శించుకున్నారు. అనంతరం చద్దుల కార్యక్రమంలో పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు,తదితరులు అమక్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎస్ఈఐఎల్ఎనర్జీకి గోల్డ్ అవార్డు




**తోటపల్లిగూడూరు, మార్చి 10, ప్రభాతవార్త** భారతదేశంలో అతి పెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ అమలు చేస్తున్న ప్రపంచ స్థాయి భద్రత ప్రమాణాలకు మరో విశిష్ట గుర్తింపు లభించింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ నుండి ఇండస్ట్రియల్ సేఫ్టీ లీడర్‌షిప్ విభాగంలో ప్రతిష్ఠాత్మకమైన గోల్డ్ అవార్డు గెలుపొందింది. ఈ విషయాన్ని ఎస్ఈ ఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ రాఘవ్ త్రీవేది ఆదివారం వెల్లడించారు. కార్యస్థలంలో అమలు చేస్తున్న ప్రపంచ స్థాయి పద్ధతులు, అత్యుత్తమ భద్రతా ప్రమాణాలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వార్షిక సమావేశం మరియు ఇండస్ట్రియల్ సేఫ్టి ఎక్సలెన్స్ అవార్డు 2023 వేడుకలో ఎస్ఈఐఎల్ ఎనర్జీకి ఈ అవార్డును అందజేశారు. కంపెనీ తరుపున ఓ అండ్ఎంహెడ్- సునీల్ కుమార్ గుప్తా మరియు హెచ్ఎస్ఈ హెడ్- పవన్ కుమార్‌రావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును గెలుచుకున్నందున కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది తమ బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ గోల్డ్ అవార్డును అందుకోవడం ఒక గొప్ప గౌరవం. ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాల అమలు ద్వారా అందరికి సురక్షితమైన ,ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని కల్పించడం పట్ల మా అంకితభావాన్ని ఇది సూచిస్తుంది. మాఉద్యోగులు, సిబ్బంది తమ విధులను సురక్షితంగా ,నమ్మకంగా నిర్వహించడానికి శిక్షణ ఇవ్వడంలో మేము గణనీయంగా పెట్టుబడి పెట్టాము. ఫలితాలు చాలా ప్రోత్సాహకంగా ఉన్నాయి. మా భద్రతా సంస్కృతిని పెంపొందించడంలో మా బృందం యొక్క నిరంతర ప్రయత్నం, తిరుగులేని నిబద్ధత గురించి నేను చాలా గర్వపడుతున్నానని పేర్కొన్నారు.

## వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం- సోమిరెడ్డి



**మనుబోలు, మార్చి 10, ప్రభాతవార్త** రాబోవు 2024 ఎన్నికల్లో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని, తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, ప్యాలెట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జోష్యం చెప్పారు. మండలంలోని లక్ష్మీనరసింహాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి పలు చోట్ల టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను పంపిణీ చేసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ప్రజలు బుద్ధిచెప్తారని తెలిపారు. 2019 ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే 2024 కల్లా దేగపూడి, బండేపల్లి బ్రాంచ్ కాలువ పూర్తి చేస్తానని హామీ ఇచ్చి గెలిచారని, గెలిచిన తరువాత దేగపూడి, బండేపల్లి కాలువ గురించి కాకాణి పట్టించుకోలేదని విమర్శించారు. అలాగే కృష్ణపట్నం కంటైనర్‌ను కూడా తాను ఎమ్మెల్యేగా గెలిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పి దానిని మూయించేందుకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కారకుడు అయ్యాడని విమర్శించారు. కండలేరు దక్షిణ కాలువకు సాగు నీరు లేకుండా చేశారని, అలాగే తెలుగుగంగ రెగ్యులేటర్‌కు కరెంటు బిల్లు కట్ చేసి సాగునీరు లేకుండా కాకాణి రైతులను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో మొత్తం వైకాపా నుండి టీడీపీలోకి వలసలు పెరిగాయని సోమిరెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ వస్తే ఊర్లకు ఊర్లు ఉన్న ఫలంగా టీడీపీలోకి చేరుతారని, కాకాణి పని అయిపోయిందని సోమిరెడ్డి చెప్పారు. ముందుగా చంద్రమోహన్‌రెడ్డికి ఆ గ్రామ టీడీపీ నాయకులు సర్పంచ్ కే.సునీల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు చదలవాడ కృష్ణమనాయుడు, చదలవాడ శ్రీధర్‌నాయుడు, కరియావుల మధునాయుడు, ఎల్ఐసీ మధునాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అడుగడుగునా పూలు చల్లి సోమిరెడ్డికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి, తోటపల్లిగూడూరు అధ్యక్షులు బొమ్మి సురేంద్ర, వెంకటాచలం మండల అధ్యక్షులు ..., మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్.నాగేశ్వరరావు, తిక్కవరపు వెంకటేశ్వరరెడ్డి, పచ్చిపాల రామిరెడ్డి, వేడిచర్ల వెంకటరమణారెడ్డి, సానె వెంకట రమణయ్య, ఎస్.రాజాగౌడ్, కలికి రమేష్‌రెడ్డి, చల్లగిరి చిట్టిబాబు, ఆర్.కిరణ్‌కుమార్, ఎస్కే అమీర్‌భాషా, తుమ్మలచర్ల ఆంజనేయులు, పొట్టేళ్ల ప్రసాద్, కలికిల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాధిస్తాం వంద శాతం

## బిసి బాలికల హాస్టల్ తనీకి చేసిన జిల్లా అధికారి



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం బిసి బాలిక వసతిగృహాన్ని జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి ఉన్నారు.బిసి బాలికల హాస్టల్‌ను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర డైరక్టర్ ఆదేశానుసారం జూమ్‌మీటింగ్ కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 631 మంది పదోతరగతి విద్యార్థులు పదోతరగతి పరీక్షలు వ్రాస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థులు గతంలో కంటే మంచి మార్కులు సాధించాలని ఆయన సూచించారు. ఆత్మకూరు, రేవూరు, అనంతసాగరం హాస్టల్స్ ని, బుచ్చిరెడ్డిపాళెంలో బిసి హాస్టల్స్ ని పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డన్లు, లక్ష్మీ, కామేశ్వరమ్మ, రమణయ్య, దయాకర్ తదితరులున్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కల్యాణం.... కమనీయం..... శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణ వైభోగం



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీరామకృష్ణా నగర్ లో కొలువైవున్న శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,పుట్టా లక్ష్మీకాంతమ్మ దంపతులు,వారి కుమారుడు ,కోడలు, వారి అల్లుడు, కుమార్తె పీటల మీద కూర్చోని కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అర్చకులు వేద మంత్రోచ్ఛరణ నడుక కల్యాణం నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా రథోత్సవం



నెల్లూరు మార్చి 10 ప్రభాతవార్త,విద్యమహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నగరంలోని స్దానిక మూలాపేట శివాలయం నందుశివపార్వతుల రథోత్సవ వేడుక కన్నుల పండుగగా సాగింది. తొలుత శివాలయం నుండి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ ఊయలపల్లికిపై రథం వరకు తీసుకొని వచ్చారు. అనంతరం రధాన్ని అధిరోహించిన శివపార్వతులు రథోత్సవాన్ని కన్నుల పండుగగా సాగించారు.ఉభయకర్త ఆల్తూరు గిరిష్‌రెడ్డి,శివభక్త జనబృందం సభ్యులు గుమ్మడికాయి కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు.ఈ రదోత్సవం రాజాజీ వీది,మూలపేట,సిఎంం హైస్కూల్ సెంటర్, మీదుగా శివాలయం వరకు సాగింది. రథోత్సవం సందర్భంగా సాంప్రదాయ బద్దంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. రథోత్సవంలో పాల్గోన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భక్త జనబృందాలు,అధికారులు కార్పోరేషన్ సిబ్బంది, అన్నదాన ,మజ్జిగ,మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే, ఎంపీలుగా నన్ను వేమిరెడ్డిలను గెలిపించండి




**నెల్లూరు మార్చి 10, ప్రభాతవార్త-వైద్యం** రానున్న ఎన్నికల్లో టీడీపీ నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమం అంటే ఏమిటో చూపిస్తామని రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణలు ఉద్ఘాటించారు. ఆదివారం నగరంలోని ఎస్‌బీఎస్ కళ్యాణమండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి, అలాగే అదే డివిజనులోని వీవర్స్ కాలనీ రామాయవీధిలో పద్మశాలీయులతో సమావేశం అయ్యారు ఆర్యవైశ్యులు, పద్మశాలీయులు ఇరువురు కలిసి వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రంగనాయకులపేటలోని సీనీ రాఘవ కళ్యాణమండపంలో 49, 50 డివిజన్ల నాయకులతో జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతిల ఆధ్వర్యంలో ముఖ్య టీడీపీ నాయకులతో ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా నారాయణ, ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో ఆయా డివిజన్లలో పలువురు వైసీపీకి చెందిన కీలక నేతలు టీడీపీలో చేరారు. వారందరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1993 నుంచి నేను చంద్రబాబుతో అసోసియేషన్ ఉందేదని, 1997, 1998, 1999లో లోకేష్ చదువు చెప్పానని, అప్పటి నుంచి ఇంకా వారికి ఎంతో దగ్గర అయ్యాయని నారాయణ గుర్తుచేశాడు. అమరావతి రాజధానిని ప్రపంచంలో నంబర్ వన్‌గా చేయాలని చంద్రబాబు చెప్పారన్నాడు. పుట్టిన గడ్డకు నేను ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబుని నిధులను విడుదల చేయమని అడగడంతో రూ.550కోట్లు విడుదల చేశాడన్నాడు. ఇతర దేశాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ స్ట్రోరేజీ ఉండడం వల్లనే దోమలు అన్న మాట ఉండదన్నాడు. అతాలాంటి సిస్టమ్‌నే నేను మున్సిపల్ శాఖామంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చానని, ఎన్నికల కోడ్‌తో చివరిలో ఆగిపోయిందన్నాడు. ఏదిఏమైనా రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు నగరాన్ని దోమరహిత నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11లక్షల ఇళ్ళని పేదలకు అందించి వారి కలను సాకారం చేస్తానని వారు హామీ ఇచ్చారు. భారీసంఖ్యలో ఆర్యవైశ్యులు, పద్మశాలీయులు,టీడీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువును మించిన దైవం లేదు



**వింజమూరు,మార్చి10,ప్రభాతవార్త :** గురువును మించిన దైవం లేదు – గురువు ఆత్మీయతను ఎన్నడూ మరువనని ఉదయగిరి నియోజకవర్గ తెలుగు దేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆదివారం జరిగిన ఉదయగిరి నియోజకవర్గ ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశంలో పేర్కొన్నారు. స్థానిక ఎస్‌వి కళ్యాణమండపంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ , ప్రవేటు ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ తెదేపా అభ్యర్థి ఎల్.సి.రమణారెడ్డి హాజరయ్యారు. ఈసమావేశంలో కాకర్ల సురేష్ మాట్లాడుతూ తల్లి, దండ్రి తర్వాత ఉపాధ్యాయులను దైవంగా చూస్తానన్నారు. సుదూర ప్రాంతాల నుండి అనేక కష్టనష్టాలకోర్చి తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి వచ్చిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఒక మెట్టప్రాంతంలో పుట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అంచలంచలుగా ఎదిగి అమెరికా వెళ్ళిన తాను పుట్టిన గడ్డపై మమకారంతో ఈప్రాంత అభివృద్ధికి సంపదను సృష్టించేందుకు వచ్చానని అందరూ సహకరిస్తే నియోజకవర్గంలో మార్పు తీసుకువస్తానన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామన్నారు. ఎల్‌సి రమణారెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించడం అభినందనీయమన్నారు. గడిచిన రెండు సంవత్సరాల నుండి మెట్టప్రాంతంలో సురేష్ ఎనలేని సేవలందిస్తున్నారన్నారు. పేదలకు ఆకలి తీర్చేందుకు అన్నకాంటీన్, రోగుల ఆరోగ్యం కొరకు ఎన్‌టిఆర్‌సంజీవిని ఆరోగ్యరథం, చిరువ్యాపారులకు తోపుడు బండ్లు, మహిళలను మహరాణులను చేసేందుకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు, యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు, మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు ఎడారి ప్రాంతాల్లో బోర్లు ,నియోజకవర్గంలోని అభాగినిల కోసం ఆర్థికసాయం, నూతన వధూవరులకు పెళ్ళికానుకలు అందజేస్తూ అందరి ఇంట ఆపద్బాంధవుడయ్యాడన్నారు. ఈనియోజకవర్గంలో ఆయన పుట్టుడం, ఇక్కడ అభివృద్ధిని కోరుకోవడం అదృష్టంగా భావించి ఆయనకు అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని చెప్పి 5సంవత్సరాలు కాలయాపన చేసి కల్లబొల్లి మా టలతో ఉపాధ్యాయుల గొంతునొక్కుతున్నార న్నా రు.ఈప్రభుత్వాన్ని నమ్ముకుంటేఅధోగతి పాలుకా వాల్సివస్తుందని వైసిపికి చరమగీతం పాడి , టిడ ిపిని అధికారంలోకి తెచ్చుకొని చంద్రబాబు నా యుడును ముఖ్యమంత్రిగా, కాకర్ల సురేష్‌ను ఎమ్మె ల్యేగా గెలిపించుకుందామన్నారు. మండ ాలాల వారీగా ఉపాధ్యాయులను కాకర్ల సురేష్ సన్మా నించారు. ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెమీ ఫైనల్స్‌కు చేరుకున్న 4 జట్లు

## - నువ్వా నేనా అనే రీతిలో కొనసాగుతున్న పోటీలు



**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాల నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రీడా ప్రాంగణంలో 70వ అంతర్‌జిల్లాల పురుషుల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలు నువ్వా నేనా అనే రీతిలో కొనసాగుతున్నాయి. ఈ అంతర్‌జిల్లాల కబడ్డీ పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి కబడ్డీ జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన పోటీల్లో నెల్లూరు, కృష్ణా, విజయనగరం, చిత్తూరు జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొత్తం మూడు రోజుల పాటు నిర్వహించే ఈ అంతర్.జిల్లాల పోటీలను ఫ్లడ్ లైటింగ్ వెలుతురులో ఏర్పాటు చేసేలా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రత్యేక దృష్టి సారించింది. అదేవిధంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు అసోసియేషన్ ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టింది. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పద్మజాబాల, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లవకుమార్, ఉపాధ్యక్షుడు పి. జాన్సన్, కార్యదర్శి విజయానంద్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని క్రీడాకారులకు అన్ని వసతులు అందేలా ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా రెఫరీ బోర్డు చైర్మన్ కృష్ణమూర్తి, 13 జిల్లాల నుంచి వచ్చిన రెఫరీలను ఈ పోటీలో పూర్తిస్థాయిలో పారదర్శకంగా న్యాయనిర్ణయం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆదివారం జరిగిన సెమీ ఫైనల్స్ క్రీడా పోటీలకు ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి సీఈవో వీర్ల వెంకయ్య, మాజీ కార్యదర్శి కేపీ రావు, మాజీ జాయింట్ సెక్రటరీ టి. రామచంద్ర, శ్రీనివాసరావు, ఎస్. రాంబాబు, ఇండియన్ టీమ్ మేజర్ కోచ్ ఎం. ఉమాశంకర్‌బాబు, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం ఖాయం



కావలి, మార్చి 10 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ,జనసేన, బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టిడిపి, జనసేన కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కలయిక చారిత్రాత్మకమైనదని అందరం స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల వల్ల టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పొత్తుకు అంగీకరించారన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు బిజెపి, టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడటంతో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. జగన్‌రెడ్డి మూల్యం చెల్లించుకోవాలన్నారు. కులంతో సంబంధం లేకుండా బిసిలు,ఎస్సీ,ఎస్టీలపై జగన్‌రెడ్డి పాలనలో దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. బిసిలను ఎంత హీనంగా, అవమానంగా చూశారో వైసిపి బిసి సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి ఇటీవల చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. బిసిలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. మొన్న జరిగిన టిడిపి జయహో బిసి కార్యక్రమం మరోసారి రుజువు చేసిందన్నారు. ఇంతటి అరాచక జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి ఎన్నికలలో పోటీ చేస్తున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీపై కేంద్రంలో వున్న బిజెపి పెద్దలకు కూడా నమ్మకం కలిగిందన్నారు. అందువల్లే కేంద్రమే పొత్తులకు ఆహ్వానించిందన్నారు. తెలుగు ప్రజల కోసం, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం టిడిపి పార్టీ సంకల్పంచిన మహాయజ్ఞానానికి జనసేనతో పాటు బిజెపి కూడా కలిసి వస్తుందన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దార్శనిక పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. అతిపెద్ద జాతీయ పార్టీతో పాటు దేశం మొత్తం మాకు మద్దతు ఇస్తుందన్నారు.ఈ సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, 35వ వార్డు మాజీ కౌన్సిలర్ కొమరా రమణయ్య, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బిట్రగుంట శివ, జనసేన పార్టీ కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నెపల్లి రుషికేష్, గుంజి ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు తరలివెళ్లిన వైసిపి నేతలు

**బిట్రగుంట, మార్చి 10 ప్రభాతవార్త** బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఆదివారం నిర్వహించిన వైసిపి సిద్ధం సభకు మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో మండల స్థాయి, గ్రామ స్థాయి నేతలు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో బయలుదేరి వెళ్లారు.

## మన ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులుగా జీవీ కృష్ణయ్య



నెల్లూరు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త మన ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత ఇంజనీరు జీవీ కృష్ణయ్యను నియమించినట్లు మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు మాదిగ ప్రకటించారు. అలాగే నగర అధ్యక్షులుగా ఎం.శ్రీనివాసులును నియమించామని ఆయన తెలిపారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో ఆదివారం జరిఇన నాయక లు, కార్యకర్తలకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య, శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో మన ఎమ్మార్పీఎస్‌లోకి ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాదిగ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీతలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. మన ఎమ్మార్పీఎస్ ఆశయాలకు కట్టుబడి మాదిగ జాతి అంచలంచలుగా అభివృద్ధి చెందే దిశగా తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

## సావిత్రీబాయి పూలేకు ఘననివాళులు



**నెల్లూరు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నెల్లూరు నగరలంలోని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయం నందు మహాత్మాజ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శంకరయ్య సంఘ కార్యకర్తలు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల,మత, కక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆధునిక సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. బహుజనులను బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు సమాజానికి జ్ఞానబోధ చేసి బహుజన సమాజ స్వాప్నికురాలు, సమాజంలో శూద్ర, శోషిత వర్గాల మహిళలకు సామాజిక న్యాయ పోరాటం నేర్పిన సావిత్రి బాయి పూలే 1831 జనవరి 3వ తేదీ, మహారాష్ట్రలోని సతారా జిల్లా నాయ్ గావ్ జన్మించారని తెలిపారు. సావిత్రి బాయి పూలే పెళ్ళయ్యేనాటికి నిరక్షరాస్యులు అని ఆమెకు 1840వ సంవత్సరంలో జ్యోతిరావు పూలేతో వివాహం జరిగిందని, ఆమెకు చదువుపై గల ఆసక్తిని జ్యోతిరావు పూలే గమణించి ఆమెకు విద్యాబోధన చేశారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని ఆమె ఆధ్వర్యంలో ఆనాడు మహిళలకు విద్యాబోధన చేసేందుకు మహిళా పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సుప్రియ ఉమామహేశ్వరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కే.వెంకటేశ్వరరవు, ఆర్.మల్లిఖార్జునరావు, కే.దయాకర్, వి.శ్రీనివాసులు, కే.జయరామరాజు, పి.విజయ్‌కుమార్, కే.సునీల్ కుమార్, పి.సుబ్బారావు, కే.వెంగమాంబ, కే.రాజాచారి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల డిమాండ్లను ఒప్పుకునే పార్టీకే మన ఎమ్మార్పీఎస్ మద్దతు



**నెల్లూరు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త** మాదిగల ప్రధాన ఎనిమిది డిమాండ్లను ఏ రాజకీయ పార్టీ అయితే ఒప్పుకుంటుందో ఆ పార్టీకే త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మన ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు ప్రకటించారు. ఈ నెల 3వ తేదీ నిర్వహించిన మాదిగల రాజకీయ గర్జన ఎంతో విజయవంతం అయిందని, దీనికి కారణం జిల్లాలోని మాదిగలంతా కలిసి రావడమేనని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మాదిగల రాజకీయ గర్జనను విజయవంతం చేసిన మన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో ఈ సన్మాన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పల్లాల శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ పార్టీకైనా సంస్థకైనా నాయకులు, కార్యకర్తలే ముఖ్యమని,ఈ నేపథ్యంలో మాదిగల రాజకీయ గర్జనకు జిల్లా వ్యాప్తంగా మాదిగ జన సమీకరణ చేయడంలో సఫలీకృతులైన మన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలను ఘనంగా సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. మాదిగలంతా ఏకమైతే విజయం మనదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత, నూతనంగా ఎన్నికైన మన ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు జీవీ కృష్ణయ్య, నగర అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, సిద్దవరపు పెంచలయ్య, ముట్లూరు సుబ్రహ్మణ్యం, వన్నెం కుమార్, పైడిపాటి వెంకటేశ్వర్లు, పైడిపాటి తులసి, కాకులూరు సీనయ్య, తాళ్లూరు పృధ్వి, గడ్డి చిన్నయ్య, తగరం రమేష్, సగిలి అమర్నాథ్, ఇండ్ల మురళి, చీకుర్తి నారాయణ, తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 12న నెల్లూరు టౌన్ హాల్లో కర్పూరి ఠాగూర్ అభినందన సభ



నెల్లూరు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త ఈనెల 12వ తేదీ నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో కర్పూరి ఠాగూర్ అభినందన సభ జరుగుతుందని అధిక సంఖ్యలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు వి.రామచంద్ర మూర్తి కోరారు. ఆదివారం నెల్లూరు నగరం లోని హోటల్ రాధా గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్ మాజీ సీఎం కర్పూరి ఠాగూర్‌కు భారతరత్న అవార్డు వచ్చిన సందర్భంగా కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ అభినందన సభ 12వ తేదీ మంగళవారం సాయంత్రం 3గంటలకు జరుగుతుందని ఆయన తెలిపారు. కర్పూరి ఠాగూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం హర్షణీయమని అన్నారు. కర్పూరి ఠాగూర్‌ను బీహార్ అంబేద్కర్‌గా గుర్తింపు ఉందని, బడుగు, బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరిచిపోలేరని అన్నారు. ఠాగూర్ అభినందనసభకు శాంతి భద్రతలు విభాగం ఐజీ రవేంద్రనాథ్ బాబు, ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ లక్ష్మీ నర్సయ్య, అంతర్జాతీయ కవి పెరుగు రామకృష్ణ, రిటైర్డ్ డీఎస్పీ తోట ప్రభాకర్, తాడికొండా నరసింహారావు, వినుకొండ సుబ్రహ్మణ్యం, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఓట్టూరు సంపత్‌యాదవ్, బీసీ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్, పలువురు రాష్ట్ర, జిల్లా బడుగు, బలహీన వర్గాల నాయకులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కర్పూరి ఠాగూర్ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి కందుకూఉ శ్రీకుమార్, డాక్టర్ కాకాణి మాల్యాద్రి, వీఎల్ నారాయణరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**నెల్లూరు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త** బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు నగరంలోని హోటల్ శివంలో బీసీ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, ఎలక్ట్రిసిటీ ఆఫీసర్స్ అన్ని రంగాల్లోని ఆఫీసర్లు హాజరై వారి సలహాలు, సూచనలు అందించారు. ఈసందర్భంగా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటయ్య, ఎంప్లాయిస్ మహిళ అధ్యక్షురాలు పద్మజలను శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాల.ఉ అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ లీగల్ సెల్ అధ్యక్షులు లాయర్ పునమల్లి రామకృష్ణను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పలమల శ్రీహరిరరావు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ అధ్యక్షులు సుంకు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా యువజన అధ్యక్షులు ఏరంబాకు కిరణ్ ఆచారి, జిల్లా ఉపాధ్యక్షులు రాముగౌడ్, సర్వేపల్లి అధ్యక్షులు రమేష్ గౌడ్, మహిళ కార్పొరేషన్ అధ్యక్షురాలు శైలజ, వసుంధర, యామిని, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభకు కోవూరు నుంచి 43 బస్సులు




**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా మేదరమిట్ల ప్రాంతంలో ఆదివారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభకు కోవూరు మండలం నుంచి ఆదివారం 43 బస్సులు బయలుదేరాయి. వీటిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న ఈ జనవాహిని చూస్తుంటే తప్పనిసరిగా మరలా వైసీపీ ప్రభుత్వమే వస్తుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ఏకమైనా వైసీపీదే అధికారం అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోవూరు ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జిల్లా వైసీపీ యువజన కాంగ్రెస్ కారదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుధీర్, రమేష్, ప్రసాద్, సుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఓటు బదిలీకి ఫారం-8 ఉపయోగించుకోవాలి




**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఇప్పటికే యువతలో ఓటుపై అవగాహన కల్పించేలా సదస్సులు కూడా నిర్వహించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయనే మాట్లాడుతూ వేరే ప్రాంతంలో ఉన్న ఓటును ప్రస్తుత ప్రాంతానికి బదిలీ చేసేందుకు ఫారం -8ను ఉపయోగించుకోవాలన్నారు. అట్లు కాకుండా అనేక మంది ఫారం -6ను కొత్త వాటి కోసం ఉపయోగిస్తున్నారని, దీని వలన అనేక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అదేవిధంగా మీ సేవ తదితర ప్రాంతాల్లో ఎపిక్ కార్డు కోసం వచ్చే సమయంలో వారికి నూతన ఓటు చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ విధంగా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రస్తుతం కోవూరు నియోజకవర్గానికి సంబంధించి కొత్త ఓటర్ల నమోదు కోసం ఇప్పటివరకు 4850 దరఖాస్తులు రాగా అందులో 3001ని అంగీకరించడం జరిగిందని, ప్రస్తుతం 930 పెండింగ్‌లో ఉండగా.. 919ని తిరస్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఫారం-7 కోసం 1056 దరఖాస్తులు రాగా అందుటో 622ను అంగీకరించి అందులో 63ను తిరస్కరించగా.. 371 పరిశీలనలో ఉన్నాయన్నారు. అదేవిదంగా ఫారం-8కు 550 దరఖాస్తులు రాగా అందులో 393ను అంగీకరించడం జరిగిందని, 52 దరఖాస్తులను తిరస్కరించగా,. 105 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

## స్త్రీ విద్యావంతురాలైనప్పుడే కుటుంబం అభివృద్ధి



**కావలి, మార్చి 10 ప్రభాతవార్త** స్త్రీ విద్యావంతురాలైనప్పుడే కుటుంబం అభివృద్ధి చెందుతుందని తద్వారా సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని మొదటి మహిళా ఉపాధ్యాయరాలు సావిత్రిబాయి ఫూలే నిరూపించారని కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, మాజీ ఎయంసి డైరెక్టర్ తిరివీధి ప్రసాద్‌లు తెలిపారు. కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన కావలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఫూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళలు అందరు వివిధ పదవులలో ఈ రోజు వుండటానికి కారణం సావిత్రిబాయి ఫూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ పట్టణ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ యాదవ్, కొల్లూరు అశ్వని, పసుపులేటి పద్మావతి, గుర్రం అనూరాధ, కట్టమూరి శ్రీదేవి, రాధమ్మ, షేక్ ఆయేషా, షబనా, బత్తెమ్మ, హసీనా, ఆయేషా, జహీరా, తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నెల్లూరు టౌన్, మార్చి 10, ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా 38వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృత, రాఘవ పౌల్ట్రీ ఫార్మ్ అధినేత కర్ణ సుజాత, హెచ్ఆర్ కళ్యాణ మండపం యాజమాన్యం కర్ణ రేఖ, ప్రముఖ వైద్యులు కర్ణ ఉదయ్ కీర్తి, చిన్న పిల్లల వైద్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం దేవాంగ మహిళలకు ఆటల పోటీలు పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం మహిళ కార్యదర్శి సజ్జ నవోదయ, మహిళా విభాగం అధ్యక్షులు బండ్ల హైమావతి, ప్రధాన కార్యదర్శి నాప ప్రశాంతి, అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్, అసోసియేట్ అధ్యక్షులు వెంకట సురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండా మాధవయ్య, సంయుక్త కార్యదర్శి జక్కల సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మదిర వెంకట సుబ్బయ్య, కళ్యాణ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు మాదన ఉదయ భాస్కర్, కన్నా రవీంద్ర, ఉపాధ్యక్షులు వార్త రాజేంద్రప్రసాద్, గౌర బత్తిన శ్రీనివాసులు, జిల్లా నుంచి విచ్చేసిన దేవాంగ మహిళలు దేవాంగ సోదరులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు.

## బుర్రాను కలిసిన కాకర్లపాలెం కార్యకర్తలు

**వలేటివారిపాలెం మార్చి 10 ప్రభాతవార్త** మండలంలోని కాకర్లపాలెంకు చెందిన పలువురు కార్యకర్తలు శనివారం రాత్రి వైసీపీ సమన్వయకర్త బుర్రా మధుసూధన్‌యాదవ్‌ను కలిసి సంఘీబావం తెలిపారు.రానున్న ఎన్నికల్లో బుర్రా విజయానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తామని యాదవసంఘనేత చౌడబోయిన చినగంగయ్య, ఎస్సీ సంఘనేత దొక్కా కొండయ్య తదితరులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెయ్యల మాలకొండయ్యతోపాటు పలువురు ఉన్నారు.

## 80వ రక్తదానం చేసిన దేవిరెడ్డి




**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త** : కోవూరుకు చెందిన సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో 80వ సారి రక్తదానం చేశారు. ఇప్పటివరకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సురేష్‌రెడ్డి కంటి దానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించారు. 80వ సారి రక్తదానం చేసిన సురేష్‌రెడ్డిని రెడ్‌క్రాస్ ఛైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, అజయ్, డాక్టర్ యశోవర్ధన్‌రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్‌ను అందజేశారు.

## 10వ తరగతి పరీక్షా పత్రాలు వచ్చేశాయ్



**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో ఈ నెల 18వ తేది నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షాలకు సంబంధించి ప్రశ్నా పత్రాలు కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆదివారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ ప్రశ్నా పత్రాలను పరీక్షల అధికారులు కస్టోడియన్ పర్యవేక్షణలో ట్రంకు బాక్సుల్లో భద్రపరిచి సీల్ వేసేలా చర్యలు తీసుకుని అనంతరం ఈ ట్రంక్ బాక్సులను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు.

## ఎమ్మెల్యేచే సరస్వతి మందిరం ప్రారంభం నేడు



**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు చొరవ తీసుకుని 4 లక్షల వ్యయంతో సరస్వతి మందిరం ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రస్టు ఛైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి , కార్యదర్శి డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఆళ్లగడ్డ నుంచి సరస్వతి విగ్రహం, మందిరం వ్యయప్రయాసలతో కూడి ఇక్కడికి తెచ్చేలా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. త మూడు రోజులుగా ఈ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఈ సరస్వతి విగ్రహ మందిరాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. జిల్లాలోనే ఎక్కడా కూడా ఇటువంటి సరస్వతి మందిరాలు లేవని, ఉపాధ్యాయులు ఆనందంగా పేర్కొంటున్నారు. ఇంత చక్కగా ఈ మందిరం ఏర్పాటు చేసిన పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వాహకులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

## సమిష్టి కృషితో పోటీలు విజయవంతం



**కోవూరు, మార్చి 10 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు ప్రాంతంలోని నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రీడా ప్రాంగణంలో గత మూడు రోజులుగా నిర్వహించిన 70వ అంతర్ జిల్లాల పురుషుల కబడ్డీ పోటీలు సమిష్టి కృషితో పూర్తిగా విజయవంతం అయ్యాయని ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పద్మజాబాల అన్నారు. స్థానిక పీవీఆర్ కళ్యాణ మండప సమావేశ మందిరంలో ఆదివారం ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు కూడా పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా ఇప్పటి నుంచే ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ అసోసియేషన్‌ను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేలా ప్రత్యేక చర్యలు కూడా చేపట్టనున్నామన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టేలా అసోసియేషన్ ద్వారా పలు ప్రణాళికలు కూడా రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సీఈవో వీర్ల వెంకయ్య, జిల్లా అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి. లవకుమార్, అసోసియేషన్ మాజీ కార్యదర్శి కేపీ రావులు పలు సూచనలు చేశారు. సెలక్షన్ కమిటీతో పాటు మరో రెండు కమిటీలను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జె. విజయానంద్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ మాజీ కార్యదర్శి వి. శ్రీనివాసరావు, టి. రామచంద్ర, ఎస్. రాంబాబు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి. డేవిడ్ జాన్సన్, తదితరులు ఉన్నారు.

## బుచ్చిలో మెగా రక్తదాన శిబిరం



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్‌తేజ్ జన్మదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని కత్తి పద్మావతి కళ్యాణ మండపంలో పెద్దఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈకార్యక్రమం పవన్ కళ్యాణ్ యువత, బుచ్చి మండలాధ్యక్షులు ప్రసాద్, బిట్రసాయి ఆద్వర్యంలో జనసేన పార్టీ మండలాద్యక్షులు మాదవ్ ఆద్వర్యంలో చిరంజీవి యువత నెల్లూరు వారి ఆశీస్సులతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యాక్షులు వై .రవికుమార్, జిల్లా చిరంజీవి యువత అద్యక్షులు మార్కెట్ సురేష్, పవన్‌కళ్యాణ్ యువత అద్యక్షులు హరికుమార్‌రెడ్డి, కోవూరు నియోజవకర్గం చిరంజీవి యువత,పవన్ కళ్యాణ్ యువత అద్యక్షులు లోకేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు విసిగి పోయి వున్నారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి,బిజెపి,జనసేన కూటమి అధికారంలోకి రావడం తద్యమని అన్నారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం పిఒసి చప్పిడి శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఐటి కో ఆర్డినేటర్ శివకృష్ణా, జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వీర్‌భాషా, కోవూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల జనసేన పార్టీ అద్యక్షులు అల్తాఫ్, సులాంబాబు,శ్రీనాద్, పసుపులేటి సురేష్ పాల్గోన్నారు.

## జనిగర్ల మనోహర్ నాయకత్వంలో పలువురు టిడిపిలో చేరిక



**కావలి, మార్చి 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని పాతవూరుకు చెందిన జనిగర్ల మనోహర్, 5వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ చిలకపాటి శ్రీనివాసులు నాయకత్వంలో పలువురు టిడిపిలో చేరారు. జనిగర్ల మనోజ్‌కుమార్ యాదవ్, తిక్క శివకృష్ణ యాదవ్, గొడ్డేటి పవన్‌కుమార్ యాదవ్, గొడ్డేటి సుధీర్‌కుమార్ యాదవ్, కోమట్ల ఈశ్వర్, రామలింగం, నరహరి, రామలింగం నాని, బొంతా సురేష్, ఆవుల శివకృష్ణ, తదితరులు టిడిపిలో చేరారు. వారికి టిడిపి, జనసేన ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన



వింజమూరు; మార్చి10,ప్రభాతవార్త : వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్ట నుండి సిద్దార్థ నగర్ వరకు పంచాయతీ 15వ ఆర్థికసంఘ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ నల్లగొండ్ల సృజన శంఖుస్థాపన చేశారు. గంగమిట్ట నుండి సిద్దార్థ నగర్ వరకు రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా ఆప్రాంత ప్రజల అభ్యర్ధనతో పంచాయతీ నిధులతో రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. త్వరితగతిన రోడ్డు, డ్రైన్ నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు గణపం పెద్దమాలకొండారెడ్డి, మిడదాల రాజారాంరెడ్డి, ఎన్.రాయుడు, జయరాం, పెద్దన్న, పంచాయతీ ఇఒ శ్రీనివాసులురెడ్డి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

